నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 5 సంచిక: 282 బుధవారం,04 మార్చి, 2026 పేజీలు - 8 వెల : 3/-




## తెలంగాణ.. అప్పుల కుప్ప

కేంద్రం నిధులు ఇస్తున్నా రుణాల ఊబిలోనే..

రాష్ట్ర ఆర్థికస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్వాకంతోనే గడ్డుస్థితి

2



## నిబంధనలకు తూట్లు

కొండలను పిండి చేస్తున్న రాఘవ కన్‌స్ట్రక్షన్స్

రెవెన్యూ, మైనింగ్, పీసీబీ ఏం చేస్తున్నారన్న హరీశ్ రావు

అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవాలన్న మాజీ మంత్రి

2



## చిదిమేసిన కుటుంబ కలహాలు

ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య

గొల్లగూడెం గ్రామంలో విషాదఘటన

2

## చిన్నారులతో గవర్నర్ హోలీ సందడి





## ఆలయాలు మూత

నేడు సంపూర్ణ చంద్ర గ్రహణం

తిరుమల, దుర్గమ్మ, వేములవాడ, యాదాద్రిలో దర్శనాలు బంద్

నేడు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుంది. మంగళవారం మధ్యాహ్నం 3.21గంటలకు గ్రహణం ప్రారంభమై రాత్రి 7.52గంటల వరకు ఉండనుంది. చంద్రగ్రహణం నేపథ్యంలో సంప్రదాయ ఆచారాలను అనుసరిస్తూ రెండు తెలుగు రాష్ట్రల్లోనూ ప్రముఖ దేవాలయాలను తాత్కాలికంగా మూసేశారు.

3





## రంగుల కేళి.. హోలీ

ఆడిపాడిన యువత

రంగులతో పులకింత..మురిసిన తెలంగాణ

శుభాకాంక్షలు తెలిపిన రేవంత్, కేసీఆర్

3

## వృద్ధాప్యంలో.. వదిలేయొద్దు!

వృద్ధాప్య పేరెంట్స్ కోసం కొత్త చట్టం

పిల్లల జీతాల్లో కోతకు చర్యలు

నేరుగా తల్లిదండ్రుల ఖాతాల్లో జమ

చట్టానికి రూపకల్పన చేస్తున్న ప్రభుత్వం

నయా రూల్ తీసుకొస్తున్న సర్కారు



5

మాతృ దేవోభవ, పితృ దేవోభవ లాంటివి మనం పుట్టినప్పటి నుంచే నేర్చుకున్నాం. వేదాలు, శాస్త్రాలు, ఉపనిశత్తుల్లో కూడా తల్లి, తండ్రికి ఇదే స్థానం వేశారు. అమ్మ నాన్నల కంటే మిన్న ఏదీ లేదు. కానీ, ఈ మధ్య కాలంలో చాలా మంది తమ కన్న వారిని భారంగా భావిస్తున్నారు. రెక్కలొచ్చాక తల్లిదండ్రులను గాలికి వదిలేసే కొడుకులు, కూతుళ్ల సంఖ్య పెరిగిపోవడం బాధాకరం. ఇలాంటి వారికి గుణపాఠం చెప్పేలా, అలాగే వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు ఆసరాగా నిలిచేలా తెలంగాణ ప్రభుత్వం సంచలన చట్టాన్ని తీసుకురాబోతోంది. అదేంటంటే.. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల వేతనం నుంచి నేరుగా కోత పెట్టి, ఆ సొమ్మును వారి తల్లిదండ్రులకే అందజేయడం. వినడానికి కఠినంగా ఉన్నా, బాధ్యతను విస్మరిస్తున్న వారికి ఇది ఒక గట్టి హెచ్చరికే అని చెప్పాలి. హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ**

### చట్టం ఏం చెబుతోంది?

ప్రభుత్వం రూపొందిస్తున్న ఈ కొత్త చట్టం ప్రకారం.. ఎవరైనా ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యోగి (నిబంధనల మేరకు) తమ తల్లిదండ్రులను సరిగా చూసుకోకపోతే, వారి పోషణకు డబ్బులు ఇవ్వకపోతే.. వారి జీతం నుంచి 10 శాతం నుంచి 15 శాతం వరకు కోత విధిస్తారు. ఈ కోత పెట్టిన సొమ్మును నేరుగా వారి తల్లిదండ్రుల పేరు మీద లేదా జాయింట్ ఖాతాలో జమ చేస్తారు. దీనివల్ల వృద్ధాప్యంలో వారు ఎవరి మీద ఆధారపడకుండా, గౌరవంగా బతికే అవకాశం ఉంటుంది.



# అణు భయం!

## వణికిపోతున్న ప్రపంచం

ఇరాన్ యుద్ధంలో ఒక్క అణుబాంబు పేలినా అంతే సంగతులు

అగ్రరాజ్యాల మధ్య ఇబ్బడిముబ్బడిగా అణ్వాయుధాలు

భూ మండలం నాశనం కావడానికి వంద అణుబాంబులు చాలు

### సర్వమానవాళి కనుమరుగయ్యే ప్రమాదం

ఈ భూమి మీద పచ్చని ప్రకృతిని ఇచ్చాడు దేవుడు. అందరూ ఫలాలను అందుకుని ఫలితాలని పొందుతూ ఆనందంగా ఉండాలని దీవించాడు. కానీ 84 లక్షల జీవ రాశులలో తెలివైన జీవి మనిషి మాత్రం విధ్వంశం వైపుగానే అడుగులు వేస్తున్నాడు. ఎందుకంటే మనిషిని మెదడు ఉంది. ఆ మెదడుతో మంచి ఆలోచనలు చేయవచ్చు. కానీ స్వార్థం నిండుగా ఉన్న మనిషి వినాశనం వైపుగా చూస్తున్నాడు. అందుకే యుద్ధాలు కోరుకుంటున్నాడు. దాని కోసం అణు బాంబులను నమ్ముకుంటున్నాడు. ప్రత్యర్ధి ప్రాంతం నశిస్తే తాను బాగుంటాను అనుకుంటున్నాడు. కానీ అణు బాంబు అలాంటిది కాదు వేసిన వాడినీ మట్టుపెట్టేస్తుంది. ప్రస్తుతం ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ సాగిస్తున్న సమరంలో ఒక్క అణు బాంబు పేలినా మొత్తం గల్ఫ్ దేశాలన్ని ధ్వంసంకావడం ఖాయం.. ఆ ఒక్క అణుబాంబుతో ప్రారంభమైన ఈ అణుయుద్ధం మరికొన్ని అణుబాంబులకు ప్రయోగానికి ప్రేరణ ఇస్తుంది.. దీంతో మొత్తం ప్రపంచ మానవళి నాశనం అవుతుందని భయాలు వ్యక్తమవుతున్నాయి.

#### భూమి భస్మీపటలం

ఈ రోజున అనేక దేశాల వద్ద అణు బాంబులు ఉన్నాయి. వాటి మొత్తం సంఖ్య ఏకంగా 12 వేలు అని ఒక అంచనా ఉంది. రష్యా వద్ద 5459 అణు బాంబులు ఉంటే అమెరికా వద్ద 5277, చైనా వద్ద 600, ఫ్రాన్స్ వద్ద 290, యూకే వద్ద 225, భారత్ వద్ద 180, పాకిస్తాన్ వద్ద 170, ఇజ్రాయెల్ వద్ద 91, ఉత్తర కొరియా వద్ద 50 ఉన్నట్లుగా ఒక అంచనా. ఇలా వేలాదిగా ఉన్న అణు బాంబులు ప్రపంచానికి ఎంతో ప్రమాదం అని అంటున్నారు.

#### 100 అణు బాంబులు

ఇక భూమి సర్వ నాశనం కావడానికి వందంటే వంద అణు బాంబులు చాలు అని అంటున్నారు నిపుణులు. అలా వంద అణు బాంబులు పడితే కనుక ఈ భూమి అన్నదే ఉండదు. మరి 12 వేల అణు బాంబులు అంటే సౌర వ్యవస్థలో సగానికి సగం భస్మీపటలం అయిపోతుంది అంటున్నారు. దీన్ని బట్టి చూస్తే అణు బాంబుల నిల్వలు ఎంత డేంజర్ అన్నది అర్థం అవుతోంది కదా. కానీ రక్షణ పేరుతో ఏ దేశానికి ఆ దేశం పోగు చేసుకుంటోంది. ఈ రోజు ఇరాన్ మీద యుద్ధం చేయడానికి కారణం అణు ఆయుధాలు ఆ దేశం తయారు చేస్తోంది అన్న అనుమానంతోనే అని అంటున్నారు.

## నలుగురు బిసి నేతలు రాజ్యసభ అవకాశం కోరుతున్నారు: మహేష్ గౌడ్



హైదరాబాద్, మార్చి 3 **వాస్తవ తెలంగాణ న్యూస్** : రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది బుధవారం తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు.తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు.

మావోయిస్టులు వస్తే ఆహ్వానిస్తాం..

నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్ధాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## తెలంగాణ హైకోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు




హైదరాబాద్, ఫిబ్రవరి 03 **వాస్తవ తెలంగాణ న్యూస్** తెలంగాణ హైకోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. ప్రోటోకాల్ రిజిస్ట్రార్ కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కోర్టు పరిసరాలను ఖాళీ చేయించి తనిఖీలు ప్రారంభించారు. బాంబు స్క్వాడ్, క్లూస్ టీమ్‌లు రంగంలోకి దిగి ప్రతి మూలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి.వారం రోజుల వ్యవధిలో రెండోసారి బాంబు బెదిరింపు రావడం గమనార్హం. ఇటీవల కూడా ఇలాంటి ఈ-మెయిల్ రావడంతో భద్రతా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణ కోర్టులను లక్ష్యంగా చేసుకుని తమిళనాడు పేరుతో ఈ-మెయిల్ పంపినట్లు సమాచారం. ఈ -మెయిల్ మూలాన్ని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం హైకోర్టు ప్రాంగణంలో భద్రతను మరింత పెంచి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచారు.



# తెలంగాణ.. అప్పుల కుప్ప

- కేంద్రం నిధులు ఇస్తున్నా రుణాల ఊబిలోనే..
- రాష్ట్ర ఆర్థికస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్వాకంతోనే గడ్డుస్థితి

హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ** తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక లేఖ రాశారు.. ఈ లేఖలో ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. ఖజానా ఖాళీ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ.1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పారని గుర్తుచేశారు. దీన్ని బట్టి చూస్తే.. 'రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల్'గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు.

### దాదాపు రూ.12 లక్షల కోట్లు

కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ.12 లక్షల కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ.2.5 లక్షల కోట్లు, రహదారులు రూ.1.85 లక్షల కోట్లు, రైల్వే బడ్జెట్ కేటాయింపులు రూ.36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ.40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ.12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ.14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ.50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ.21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ.9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ.2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ.60,000 కోట్ల కనీస మద్దుత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ.10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్( పథకం కింద వడ్డీ రహిత ఋణాలుగా రూ. 10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు.

### అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులు...

ఈ నిధులతో మురుగునీటి నాళాలు, రోడ్లు, రైల్వేలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, మెడికల్ నర్సింగ్ కాలేజీలు, పాఠశాలలు, హాస్టళ్లు, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఓఆర్ఆర్ ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్‌లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులను ఖర్చు చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్ ఫేజ్ II కోసం రూ.200 కోట్లు, మనోహరాబాద్‌కొత్తపల్లి రైల్వేలైన్ కోసం రూ.114 కోట్లు, స్మార్ట్ సిటీస్ పథకం కోసం రూ.315 కోట్లు, పీఎం గ్రామ సడక్ యోజన కోసం రూ. 674 కోట్లు, ఓఆర్ఆర్ ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం కోసం రూ.200 కోట్లు, సిద్ధిపేట బైపాస్ రోడ్డు కోసం రూ. 110 కోట్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ. 388 కోట్లు, పలు హాస్టళ్ల నిర్మాణం కోసం రూ.300 కోట్లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

### అన్నీ ఋణాలపైనే ఆధారం..

రాష్ట్ర ప్రభుత్వం.. జీతాలు, సంక్షేమ పథకాలు, రైతు భరోసా వంటి వాటికి కూడా ఋణాలపై ఆధారపడుతోందని కేంద్రమంత్రి తెలిపారు. రాష్ట్ర తలసరి అప్పు పెరుగుతోందన్నారు. 2014 లో మిగులు నిధులతో ఏర్పడిన రాష్ట్రానికి గత 10సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో, గత 27 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు పట్టిన దుస్థితికి నేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్దం పడుతోందని విమర్శించారు. మార్చి 16 నుంచి ప్రారంభమయ్యే రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు ముందుగా రాష్ట్ర ఆర్థిక పరిసితిపై పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని లేఖలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# చిదిమేసిన కుటుంబ కలహాలు



- ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య
- గొల్లగూడెం గ్రామంలో విషాద ఘటన

హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ** కుటుంబ కలహాలు మరో ఇంటిని చిదిమేశాయి. మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన మేకల మహేష్ యాదవ్ భార్య ఐశ్వర్య ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికుల వివరాల ప్రకారం దంపతుల మధ్య గత ఆరు నెలలుగా కుటుంబ విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ కారణంగా ఐశ్వర్య తన ఇద్దరు పిల్లలతో కలిసి అమ్మగారింటికి వెళ్లి ఉంటోంది. సోమవారం కుటుంబ సభ్యులు ఆమెను భర్త ఇంటికి తీసుకొచ్చి వదిలి వెళ్లారు. అయితే అదే రోజు రాత్రి ఐశ్వర్య తీవ్ర మనస్తాపంతో తన ఇద్దరు చిన్నారులను మెత్తతో ఊపిరాడకుండా చేసి హతమార్చి, అనంతరం తాను ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి..

# గుమ్మడిదలలో రంగుల హోలీ సంబరాలు

– పాల్గొన సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల పట్టణంలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే యువత రంగులతో సందడి చేస్తూ పండుగను జరుపుకున్నారు. వీధుల్లో రంగుల కాంతులతో కళకళలాడగా, ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి యువతతో కలిసి వేడుకల్లో భాగమయ్యారు. పండుగలు సమాజంలో ఐక్యతను పెంపొందించే వేదికలని పేర్కొంటూ స్నేహభావంతో రుపుకోవాలని సూచించారు.రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారి సదానంద రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, మహిపాల్ రెడ్డి, చంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుంటి మల్లేష్, సిజిఆర్ యువసేన సభ్యులు స్థానిక యువకులు పాల్గొన్నారు.



# వీరశైవ లింగాయత్ అంబరాని అంటిన హోలీ సంబరాలు



**సదాశివపేట వాన్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో వీరశైవ లింగాయత్ సమాజం ఎడ్ల బజార్ బజార్ వారి ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు అధ్యక్షులు గంధిగా రాజు మాట్లాడుతూ హోలీ సందర్భంగా ఉదయం నుండి కామ దహనం నుండి ప్రారంభమై భక్తి శ్రద్ధలతో సదాశివపేట లోని బసవేశ్వర మందిరం నుండి ప్రారంభమై బక్కప్ప మందిర్ సింధోల్ శంకర్ గృహము వరకు అక్కడనుండి దేశెట్టి బసవరాజు ఇంటి నుండి బసవేశ్వర మందిరం చేరుకోవడం జరిగింది, గతంలో పెద్దలు నిర్వహించే మాదిరిగా,ఈసారి కూడా ఈ కార్యక్రమం నిర్వహించామని అధ్యక్షులు అన్నారు, ప్రధాన కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీరేశలిం గాయతులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు, కార్యనిర్వాక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్ మాట్లాడుతూ హోలీ పండుగ అంటే కేవలం రంగులను చల్లుకోవడం మాత్రమే కాదు. తోటి వారితో కలిసి నవ్వడం, తోటి వారి సుఖ సంతోషాలలో పాలుపంచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్ సమాజ సభ్యులు రాచప్ప రమేష్ రవి సురేష్ శేఖర్ శేఖర్ సతీష్ రవణప్ప షాబాద్ వీరన్న, మల్లేశం గౌరీశంకర్ విశ్వనాథ్ ప్రవీణ్లోకేష్ మల్లేశంవీరు,వైద్యనాథ్ నర్సింలనాగురాజుసమాజ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రాయికోడ్ లో ఘనంగా హెూలీ సంబరాలు



**రాయికోడ్ వాస్తవ తెలంగాణ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో కులమతాలకు అతీతంగా,.పార్టీలకు అతీతంగా ఉదయం నుండి హెూలీ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి.. స్థానిక ప్రజాప్రతినిధులు యూవకులు రంగులు ఒకరిపై ఒకరు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటు హెూలీ సంబరాలు జరుపుకుంటున్నారు.. ఈ హెూలీ సంబరాల్లో శ్రీ వీరభద్రేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రావు కులకర్ణి, గ్రామ సర్పంచ్ రాధ తుకారం, ఉపసర్పంచ్ శివకుమార్, పలు పార్టీ నాయకులు సంగమేశ్వర్ పాటిల్, డాక్టర్ వెంకటేశం, మోట్లకుంట సంగమేశ్వర్, స్థానిక యూవకులు పాల్గొన్నారు..

# నిబంధనలకు తూట్లు

- కొండలను పిండి చేస్తున్న రాఘవ కన్‌స్ట్రక్షన్స్
- రెవెన్యూ, మైనింగ్, పీసీబీ ఏం చేస్తున్నారన్న హరీశ్ రావు
- అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవాలన్న మాజీ మంత్రి



హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ**

హైదరాబాద్ ఓఆర్ఆర్‌కు ఆనుకుని ఉన్న రాజేంద్రనగర్ మండలంలోని మానసహిల్స్ ప్రాంతంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన సంస్థ రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎలాంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా అక్రమ క్వారీలు నిర్వహిస్తూ కొండలను పిండి చేసి కోట్లు దండుకుంటుంటే ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. నిబంధనలకు తూట్లు పొడుస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ క్వారీలతో సహజ సంపదను కొల్లగొట్టే గలీజ్ దందా చేస్తుంటే రెవెన్యూ, మైనింగ్, పీసీబీ, హెచ్ఎండీఏ అధికారులు ఎందుకు అటువైపు కన్నెత్తి చూడటం లేదని నిలదీశారు. రాత్రి పగలు తేడా లేకుండా భారీ యంత్రాలతో బండరాళ్లను తొలుస్తూ, అక్రమంగా తరలిస్తూ యథేచ్ఛగా వ్యాపారం చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. సాధారణ వ్యక్తులకు ఒక న్యాయం? మంత్రికి ఒక న్యాయమా? ఇతరులు చేస్తే అక్రమ వ్యాపారం? మంత్రి కుటుంబం చేస్తే ఆ అక్రమం సక్రమం అవుతుందా? నెలల తరబడి కొండలను పిండి చేసి, భారీగా కాంక్రీటు తరలింపు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు ఎందుకు మౌనం పాటిస్తున్నాయి? విద్యుత్ మంత్రి భట్టి విక్రమార్క, పర్యావరణ మంత్రి కొండా సురేఖ, గనుల శాఖ మంత్రి వివేక్ సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు మొద్దు నిద్ర నటిస్తున్నట్లు? ఆయా శాఖల్లోని విజిలెన్స్ విభాగాలు పని చేయడం లేదా? లేక సహచర మంత్రి చీకటి వ్యాపారానికి ఉద్దేశ్యపూర్వకంగానే సహకరిస్తున్నాయా? ఇందులో ఎవరెవరికి ఎంతెంత వాటాలు ముడుతున్నాయి? అధికారుల నుండి మంత్రులు, ముఖ్యమంత్రి వరకు ఎందరి చేతులు తడుస్తున్నాయి? క్వారీకి ఎలాంటి అనుమతులు లేకున్నా మంత్రి కుటుంబం అయితే సరిపోతుందా? అని నిలదీశారు.

### అనుమతి లేకుండా..

ఏ అనుమతి లేకుండా అక్రమంగా క్వారీ నిర్వహిస్తూ కొండలను మాయం చేస్తూ భారీ స్థాయిలో రాళ్లు-కాంక్రీటు తరలించడం చట్టవిరుద్ధం అనే విషయం తెలియదా అని హరీశ్ రావు ప్రశ్నించారు. ఒక వైపు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ దందా కోసం పేదల ఇండ్లు కూల్చుతాడు.. మరోవైపు అదే ముఖ్యమంత్రి తన అల్లుడి అనుయాయుల క్వారీ కోసం ఎలాంటి బిడ్డింగ్ లేకుండా గంపగుత్తగా 17 ఎకరాల ప్రభుత్వ భూమి నిబంధనలకు విరుద్ధంగా నామినేషన్ పద్ధతిలో కట్టబెడతాడని మండిపడ్డారు. ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం జరుగుతున్నదని, ఓపెన్ బిడ్డింగ్ పిలవాలని మేం డిమాండ్ చేస్తే మూడు రోజులు అయినా తేలు కుట్టిన దొంగల్లా ఉలుకురు పలకరని విమర్శించారు.







# ఆలయాలు మూత

- నేడు సంపూర్ణ చంద్ర గ్రహణం
- తిరుమల, దుర్గమ్మ, వేములవాడ, యాదాద్రిలో దర్శనాలు బంద్

నేడు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుంది. మంగళవారం మధ్యాహ్నం 3.21గంటలకు గ్రహణం ప్రారంభమై రాత్రి 7.52గంటల వరకు ఉండనుంది. చంద్రగ్రహణం నేపథ్యంలో సంప్రదాయ ఆచారాలను అనుసరిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రముఖ దేవాలయాలను తాత్కాలికంగా మూసేశారు. గ్రహణం ముగిసిన అనంతరం శుద్ధి కార్యక్రమాల తర్వాత మాత్రమే భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు.

హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ**

### తిరుమల క్లోజ్

చంద్రగ్రహణం కారణంగా తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) పరిధిలోని దాదాపు ఆలయాలన్నీ ఉదయం 9గంటల నుంచి రాత్రి 7.30 గంటలకు వరకు మూసివేస్తారు. అనంతరం ఆలయ శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి భక్తులకు దర్శనాలు పునఃప్రారంభం అవుతాయి. గ్రహణం నేపథ్యంలో టీటీడీ నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కేంద్రాలు కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. చంద్రగ్రహణం కారణంగా దర్శన సమయాల్లో మార్పులు చోటుచేసుకున్నందున, భక్తులు ముందస్తుగా సమాచారం తెలుసుకుని తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

### శ్రీశైలం, మహానంది ఆలయాలు కూడా

అలాగే, నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ దేవాలయాలు శ్రీశైలంలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం లోను, మహానందిలో శ్రీ మానందేశ్వర స్వామి దేవస్థానంలోనూ చంద్ర గ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 6 గంటలకు ల నుండి ఆలయద్వారాలు మూసివేత కార్యక్రమాన్ని చేపట్టారు.రాత్రి 7.30 గంటలకు ఆలయద్వారాలు తెరచి ఆలయశుద్ధి, సంప్రోక్షణ, పూజాదికాలు చేపడతామని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

### దుర్గగుడి తాత్కాలిక మూసివేత..

విజయవాడలోని శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి ఆలయాన్ని ఆగమ శాస్త్ర ప్రకారం మంగళవారం ఉదయం 10:00 గంటలకు మూసివేశారు. గ్రహణ మోక్షకాలం అనంతరం బుధవారం తెల్లవారు ఝూమున 3 గంటలకు ఆలయ కవాటాలను తిరిగి తెరిచి దేవతామూర్తులకు స్నపనాభిషేకాలు నిర్వహించనున్నారు. తదనంతరం అర్చన, మహానివేదన, హారతి కార్యక్రమాలు పూర్తి చేసి ఉదయం 8 గంటల నుండి భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

### తెలంగాణలోనూ..

సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా తెలంగాణలోని పలు ప్రముఖ ఆలయాలను తాత్కాలికంగా మూసేశారు. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని ఇవాళ ఉదయం 9 గంటలకు మూసేశారు. తిరిగి రేపు ఉదయం సంప్రోక్షణ, అభిషేక పూజల తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తారు.

### రాజన్న సిరిసిల్ల జిల్లా

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలు ఉదయం 6.15 నుంచి సాయంత్రం 7.15 వరకు మూసివేస్తారు. అనంతరం పుణ్యాహవాచనం, సంప్రోక్షణ నిర్వహించి భక్తులకు దర్శనం అనుమతిస్తారు.

### యాదాద్రి

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రధాన ఆలయంతో పాటు ఉప ఆలయాలు కూడా మూసివేస్తారు. రేపు తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరిచి శుద్ధి, సంప్రోక్షణ నిర్వహించి, అనంతరం నిత్యపూజల తర్వాత దర్శనాలు ప్రారంభిస్తారు. ఓదెల మల్లికార్జున స్వామి ఆలయాన్ని గ్రహణం కారణంగా మూసివేస్తారు. రేపు ఉదయం సంప్రోక్షణ, అభిషేక పూజల అనంతరం భక్తులకు అనుమతి ఇస్తారు.

### సిద్దిపేట జిల్లా

కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7.30 వరకు మూసివేస్తారు. ఆలయ శుద్ధి, సంప్రోక్షణ తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తారు. భక్తులు ఆలయ సమయాలను గమనించి దర్శనానికి రావాలని అధికారులు సూచిస్తున్నారు.



# హోలీ వేడుకల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు



**అర్సీపూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలోని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి స్వగ్రామంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ దంపతులు చిన్నారులు, మున్సిపాలిటీ కార్మికులతో కలిసి హోలీ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. చిన్నారులు రంగులను చల్లుకుంటూ హోలీ వేడుకలను హోరెత్తించారు. వారి ఇంటి వెళ్లి చిన్నారులు రంగులు పోస్తూ హోలీ వేడుకను అంగరంగ వైభవంగా జరుపుకొని ఆనందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెడు పై సాధించిన విజయంకు ప్రతీక గా చిన్న, పెద్ద అని తేడా లేకుండా హోలీ వేడుకలను జరుపుకుంటారని తెలిపారు. ఈ రంగుల పండుగ హోలీ అందరికి నరికొత్త ఆనందాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. రంగులు చల్లుకునేటప్పుడు ఇతరులకు ఇబ్బందిగా మారకుండా చూసుకోవలన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ పండుగను హుందాగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వాకర్స్ అసోసియేషన్ ఘనంగా హోలీ సంబరాలు





**సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పట్టణంలో వాకర్స్ తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి ఆధ్వర్యంలో మిత్రులతో కలిసి ఘనంగా హోలీ సంబరాలు చిన్న పిల్లలతో రాజశేఖర్ గౌడ్ కరుణ రెడ్డి పోలీస్ సతీష్ పటేల్ వెంకటేష్, సుధీర్, రఘునాథ్ రెడ్డి, సహదేవ్,సందీప్ రెడ్డి, రవి కుమార్ హోలీ సందర్భంగా ఉదయం నుండి కమదానం నుండి ప్రారంభమైన భక్తిశ్రద్ధలతో గతంలో పెద్దలు నిర్వహించే మాదిరిగా ఈసారి కూడా ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు కాలనీవాసులు చిన్నపిల్లలు తో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ మక్తలో విషాదం: ప్రేమ వ్యవహారంతో యువతి ఆత్మహత్య



**మియాపూర్,వాస్తవ తెలంగాణ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ గ్రామానికి చెందిన మేఘవత్ సోని బాయి 20 , మియాపూర్ మక్తలోని ఫస్ట్ హెల్త్ ల్యాబ్స్‌లో స్టాఫ్ నర్సుగా పనిచేస్తూ, రెడ్డి ఎంక్లవ్ లో పీజీ హాస్టల్ లో ఉంటూ జీవనం కొనసాగుతుంది.

ఒక సంవత్సరం నుండి ఫస్ట్ హెల్త్ క్లినిక్ లో పనిచేస్తుంది.సోమవారం సోని పని వెళ్లకుండా హాస్టల్ గదిలోనే ఉంది గదిలో తోటి స్నేహితులు ఉద్యగాలకు వెళ్లారు. స్నేహాతులు రాత్రి 10 గంటల సమయంలో హాస్టల్ రూమ్ కు వచ్చి చూసేసరికి తలుపులు లోపలి నుంచి గడియ పెట్టి ఉన్నాయి. ఎంత పిలిచినా ఉలుకు పలుకు లేదు స్నేహితులు,హాస్టల్ యాజమాన్యం కిటికీ లోనుండి చూడగా సోని పైకప్పు ఉక్కు కు చున్నీతో ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించింది వెంటనే తలపులు బద్దల కొట్టి లోపలికి వెళ్లి కిందికి దించి మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు . సహచరులు గుర్తించి వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించినప్పటికీ, మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇమే మృతి ప్రేమ ఎవరిని కారణమా అనే కోణం లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు వివరాలు తెలియాల్సి ఉంది.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ఎం.అనూషకు పీహెచ్.డీ

## ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతం



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని ఎం.అనూషను డాక్టరేట్ వరించింది. 'బయోలాజికల్ మ్యాట్రిక్స్ లో ఎంచుకున్న ఔషధాల అంచనా కోసం ఎల్సీ-ఎంఎస్/ఎంఎస్ పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణ' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాంరెడ్డి గొడెల మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.అనూష పరిశోధన, మానవ ప్లాస్మాలో క్యాన్సర్ నిరోధక ఔషధాలైన అస్కిమినిబ్, ఫ్రక్విన్టినిబ్, లుర్బినెక్టెడిన్ లను లెక్కించడానికి సున్నితమైన ఎల్సీ-ఎంఎస్/ఎంఎస్ పద్ధతులను అభివృద్ధి చేసి ధృవీకరించినట్టు తెలియజేశారు. ధృవీకరించబడిన పద్ధతులు అద్భుతమైన ఖచ్చితత్వం, ఖచ్చితత్వంతో పాటు స్థిరత్వాన్ని చూపించాయన్నారు. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండడంతో పాటు, ఫార్మకోకైనెటిక్, జీవ లభ్యత, క్లినికల్ అధ్యయనాలకు అనుకూలతను ప్రదర్శించాయని వివరించారు. అనూష సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ హోలీ సంబరాలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా పట్టణంలో వాకర్స్ఆధ్వర్యములో చిన్న పిల్లలతో హోలీ సంబరాలు, కార్యక్రమములో ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి, రాజశేఖర్ గౌడ్ కరుణ రెడ్డి పోలీస్ సతీష్ పటేల్ వెంకటేష్, సుధీర్, రఘునాథ్ రెడ్డి, సహదేవ్,సందీప్ రెడ్డి, రవి కుమార్ హోలీ సందర్భంగా ఉదయం నుండి కమదానం నుండి ప్రారంభమైన భక్తిశ్రద్ధలతో గతంలో పెద్దలు నిర్వహించే మాదిరిగా ఈసారి కూడా ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందాల.. హోలీ!

## ఆడి పాడిన యువత

- రంగులతో పులకింత
- మురిసిన తెలంగాణ
- శుభాకాంక్షలు తెలిపిన రేవంత్, కేసీఆర్



హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ** హోలీ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ మనందరి జీవితాల్లో ఆనందం, ఐక్యత, స్నేహభావం నింపాలని అన్నారు. ఈ పవిత్రమైన పర్వదినం అందరిలో ప్రేమ, శాంతి, పరస్పర గౌరవాన్ని మరింత పెంపొందించాలని, ప్రతి ఇంటిలో సంతోషం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సురక్షితంగా, పర్యావరణ హితంగా సహజసిద్ధమైన రంగులు, సాంప్రదాయ పద్ధతులతో హోలీ వేడుకలను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క జూపల్లి కృష్ణారావు తదితరులు కూడా హోలి శుభాకాంక్షలు తెలిపారు..

### కేసీఆర్ విషెస్




మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హోలీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో ఆనందం, ఐక్యత, కొత్త ఆశలు నిండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రేమాభిమానాలను విరజిమ్మే రంగుల పండుగగా, హోలీ పండుగ భారతీయ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకున్నదని అన్నారు. ఇది సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. శిశిర ఋతువు ముగిసి వసంతం ఆరంభమయ్యే ఈ సమయంలో హోలీ ప్రకృతిలో నూతనత్వానికి ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. తెలంగాణ ప్రజల్లో కొత్త ఆశలు, విశ్వాసాలు పునరుజ్జీవించాలని, సమాజంలో మరింత ఐక్యత, సహోదరతత్వం పెరగాలని ఈ పండుగ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో హోలీని జరుపుకోవాలని కేసీఆర్ పేర్కొన్నారు. ఇక బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కవిత కూడా హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

# అన్నారం గ్రామంలో అగ్నిప్రమాదం ఇల్లు పూర్తిగా దహనం

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన కోటపల్లి ఎస్సై రాజశేఖర్**





చెన్నూర్, మార్చి 03. **(వాస్తవ తెలంగాణ న్యూస్) :** కోటపల్లి మండలంలోని అన్నారం గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి తెప్పల సమ్మిరెడ్డికి చెందిన ఇల్లు పూర్తిగా కాలి బూడిదైనట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మంగళవారం జరిగిన ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఘటన వివరాలు: ఈ ఇంట్లో దూరికే శారదా (భర్త పోచన్న) మరియు అంజలి (భర్త సమ్మయ్య) అనే ఇద్దరు మహిళలు అద్దెకు ఉంటున్నారు. వీరు కూలీ పనులకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. ఈ ప్రమాదంలో సుమారు 6 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. తెప్పల సమ్మిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ప్రాథమిక విచారణ ప్రకారం. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా దహనమై ఉంటుందని ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు.

# ఇస్నాపూర్ కౌన్సిలర్ మాధవి సభ్యత్వం రద్దు



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ 8వ కౌన్సిలర్ మాధవిపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వేటు వేశారు. కాంగ్రెస్ బి-ఫామ్పై గెలిచిన ఆమె, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విప్పు ధిక్కరించి బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు పలికారు. దీనిపై కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నిర్మలా రెడ్డి చేసిన ఫిర్యాదును పరిశీలించిన కలెక్టర్ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆమె సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# మరోసారి ఉప్పల్ కు భారీగా నిధులు..

**రూ.13.30 కోట్ల నిధులు మంజూరుకు కృషి చేసినా ఎంపిఆర్**




**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లో వివిధ రకాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు పరంపర కొనసాగుతూనే ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి కృషి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ, మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి భగాయత్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులను చేపడుతూ వస్తున్నారు. 1) రూ.3 కోట్ల 50 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు. 2) రూ.9 కోట్ల 80 లక్షలతో రోడ్ల నిర్మాణ పనుల కు గాను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషి ఫలంగా నిధులు మంజూరు చేసినందుకు ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇఫ్తార్ విందు లో ఎమ్మెల్యే జిఎంఆర్, టిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి




**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్‌పూర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. అమీన్‌పూర్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు యూనుస్ ఆధ్వర్యంలో ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నర్సింహా గౌడ్ ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి , జగదీశ్వర్, నాగేష్ యాదవ్, బీఆర్ఎస్ యువనేత మాణిక్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రమజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేసి, ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ప్రతి ఒక్కరికీ అల్లాహ్ కృప కలగాలని ఆకాంక్షించారు. రమజాన్ మాసం శాంతి, సౌభ్రాతృత్వం మరియు సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముస్లిం పెద్దలు, యువకులు మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోదండరాం ని కలసిన ఉప్పల్ నియోజకవర్గ పూర్వ టీ-జేఏసీ సభ్యుల బృందం



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం నాడు సకల జనుల ఐక్య కార్యచరణతో తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానికం కలిసికట్టుగా ప్రత్యేక రాష్ట్రం సాధించుకునేందుకు కోదండరాం అధ్యక్షతన ఏర్పాటైన టీ-జేఏసీ ఆధ్వర్యంలో నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. ఇట్టి సాధనలో భాగమైన ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల కోసం వెయ్యబోతున్న సబ్-కమిటీలో ఉద్యమకారులకు ప్రాధ్యాన్యత కల్పించాలని అలాగే ఎఫ్ఐఆర్ లేని ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్స్ సౌకర్యం, ఆత్మగౌరవ గుర్తింపు కార్డు పూర్తి స్థాయి అమలయ్యేందుకు సబ్-కమిటీ ముందు బలంగా వినిపించాలని ఈ రోజు కోదండరాం సార్ ని వారి నివాసంలో ఉప్పల్ నియోజకవర్గ పూర్వ టీ-జేఏసీ సభ్యుల బృందం కలిసి కోరడమైనది. అందుకు కోదండరాం సార్ సానుకూలంగా స్పందిస్తూ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలుకు పూర్తిస్థాయి కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. నేటి ఇట్టి కార్యక్రమంలో పూర్వ టీ-జేఏసీ ఉప్పల్ నియోజకవర్గ సభ్యులు... ఏనుగు సీతారాం రెడ్డి, తాడూరి గగన్ కుమార్, విద్యాసాగర్ చారి, దుబ్బ కిషన్ ముదిరాజ్, బైరి భాస్కర్ గౌడ్, రవీందర్ రావు మరాట, బర్మోజు వెంకట చారి, పవన్ వజ్జ, శ్రీనివాస్ రెడ్డి సిహెచ్, వరుణ్ పగిడిపల్లి, లింగా రెడ్డి, బేరి తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యాలే ఉరి తడైనా వేళ.. ప్రాణాలు కోల్పోయిన చిన్నారి



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో టి. నవనీత తనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, వారిలో పవిత్ర (8 సంవత్సరాలు) మరియు ఆరాధ్య (7 నెలలు) ఉన్నారని తెలిపారు. భర్తతో ఉన్న వైవాహిక విభేదాల కారణంగా ఆమె భర్త నుండి వేరుగా నివసిస్తూ, జీవనోపాధి కోసం గృహ సేవకురాలిగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఆమె పెద్ద కుమార్తె పవిత్ర గత 10 రోజులుగా పాఠశాలకు వెళ్లకుండా ఇంటిలోనే ఉండేది.తేదీ 02.03.2026 న సాయంత్రం సుమారు 18:00 గంటల సమయంలో తన పెద్ద కూతురైన పవిత్ర ఇంట్లో ఉన్న చీరతో కట్టిన ఊయలలో ఆడుకుంటూ ఉండగా,(తన చిన్న పాప ఆరాధ్య ఆడుకోవడానికి కోసం కట్టిన ఊయలలో) ఫిర్యాదుదారురాలు తన నెల జీతం తీసుకోవడానికి సమీపంలోని ఒక ఇంటికి వెళ్లి సుమారు 19:00 గంటలకు తిరిగి వచ్చి చూడగా, పవిత్ర ఆడుకుంటున్న ఊయలలో చీర మెడకు గట్టిగా చుట్టుకుని ఊయల నుండి వేలాడుతూ కనిపించింది. వెంటనే ఆమెను దింపి లైఫ్‌లైన్ హాస్పిటల్, కాప్రాకు తరలించగా, విధుల్లో ఉన్న వైద్యుడు బాలిక అప్పటికే మృతిచెందినట్లు ప్రకటించారు. బహుశా తన కూతురు ఊయలలో ఆడుకుంటూ చీర మెడకు చుట్టుకుని చనిపోయినట్టుగా ఫిర్యాదురాలు పేర్కొన్నది. కావున దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది అని సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజా పాలన పై అవగాహన కల్పించిన

**తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి
పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**



ఇబ్రహీంపట్నం 3 **వాస్తవ తెలంగాణ న్యూస్** డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి. ఈ సమావేశంలో ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు.. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై, ఇతర పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

# 108 డ్రైవర్ ఇటీవలే మృతి చెందిన ఏర్పల యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన

## 108 రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జాన్ సాహిద్

ఇబ్రహీంపట్నం 3 **వాస్తవ తెలంగాణ న్యూస్** 108 రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న ఏర్పుల యాదగిరి మంచాల గ్రామానికి చెందిన యాదగిరి




గత రెండు రోజుల క్రితం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు గ్రామంలో చుట్టుపక్కల వాళ్ళు చూసి అతన్ని హైదరాబాద్ లోని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించడం జరిగింది చికిత్స పొందుతూ సోమవారం రోజు అతను మృతి చెందాడు వారి కుటుంబానికి దీనస్థితిలో ఉంది కావున 108 బృందం నిన్న మృతిచెందిన పైలెట్ యాదగిరి. పరామర్శించి అంత్యక్రియలకు వారి కుటుంబానికి 108 యాజమాన్యం కొంత ఆర్థిక సహాయం అందించిన రంగారెడ్డి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ జాన్ సాహిద్ .ఈఎంఈ రాజబాబు ఇఎంటి పైలెట్లులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పుల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

**మాజీ టిఆర్ఎస్ కో ఆప్షన్ సభ్యులు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వెంకటేశ్వర్లు**



సూర్యాపేట **వాస్తవ తెలంగాణ న్యూస్**, ఫిబ్రవరి 03 తెలంగాణ రాష్ట్రంలో మరియు సూర్యాపేట జిల్లా ప్రజలు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా ఎంతో ఉత్సాహంగా హోలీ పండుగ జరుపుకున్న ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని పాడిపంట సమృద్ధిగా పండి రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

# వృద్ధాప్యంలో .. వదిలేయొద్దు!

- వృద్ధాప్య పేరేంట్స్ కోసం కొత్త చట్టం
- పిల్లల జీతాల్లో కోతకు చర్యలు
- నేరుగా తల్లిదండ్రుల ఖాతాల్లో జమ
- చట్టానికి రూపకల్పన చేస్తున్న ప్రభుత్వం

హైదరాబాద్, వాస్తవ తెలంగాణ

## నయా రూల్ తీసుకొస్తున్న సర్కారు



మాతృ దేవోభవ, పితృ దేవోభవ లాంటివి మనం పుట్టినప్పటి నుంచే నేర్చుకున్నాం. వేదాలు, శాస్త్రాలు, ఉపనిశత్తుల్లో కూడా తల్లి, తండ్రికి ఇదే స్థానం వేశారు. అమ్మనాన్నల కంటే మిన్న ఏదీ లేదు. కానీ, ఈ మధ్య కాలంలో చాలా మంది తమ కన్నవారిని భారంగా భావిస్తున్నారు. రెక్కలొచ్చాక తల్లిదండ్రులను గాలికి వదిలేసే కొడుకులు, కూతుళ్ల సంఖ్య పెరిగిపోవడం బాధాకరం. ఇలాంటి వారికి గుణపాఠం చెప్పేలా, అలాగే వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు ఆసరాగా నిలిచేలా తెలంగాణ ప్రభుత్వం సంచలన చట్టాన్ని తీసుకురాబోతోంది. అదేంటంటే.. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల వేతనం నుంచి నేరుగా కోత పెట్టి, ఆ సొమ్మును వారి తల్లిదండ్రులకే అందజేయడం. వినడానికి కఠినంగా ఉన్నా, బాధ్యతను విస్మరి స్తున్న వారికి ఇది ఒక గట్టి హెచ్చరికే అని చెప్పాలి.

### చట్టం ఏం చెబుతోంది?

ప్రభుత్వం రూపొందిస్తున్న ఈ కొత్త చట్టం ప్రకారం.. ఎవరైనా ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యోగి (నిబంధనల మేరకు) తమ తల్లిదండ్రులను సరిగ్గా చూసుకోకపోతే, వారి పోషణకు డబ్బులు ఇవ్వకపోతే.. వారి జీతం నుంచి 10 శాతం నుంచి 15 శాతం వరకు కోత విధిస్తారు. ఈ కోత పెట్టిన సొమ్మును నేరుగా వారి తల్లిదండ్రుల పేరు మీద లేదా జాయింట్ ఖాతాలో జమ చేస్తారు. దీనివల్ల వృద్ధాప్యంలో వారు ఎవరి మీద ఆధారపడకుండా, గౌరవంగా బతికే అవకాశం ఉంటుంది.

### ప్రభుత్వ నిర్ణయంపై చర్చ..

ఈ విషయం బయటకు పొక్కడంతోనే జనం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. 'తల్లిదండ్రులను చూసుకోవడం అనేది సంస్కారం, అది మనసు నుంచి రావాలి కానీ చట్టాల ద్వారా కాదు' అని కొందరు అంటుంటే.. మరో వర్గం వారు మాత్రం 'నీతులు చెబితే వినని కాలం ఇది.. బాధ్యత తెలియాలంటే ఇలాంటి కఠినమైన నిర్ణయాలు ఉండాల్సిందే' అని ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్న వారు కొందరు ఉన్నారు. నిజమే కదా, కష్టపడి చదివించి, ఒక స్థాయికి తీసుకొచ్చిన తల్లిదండ్రులను ముసలితనంలో వృద్ధాశ్రమాలకు పంపడం లేదంటే ఇంట్లోనే ఉంచి నరకం చూపించడం ఎంతవరకు న్యాయం?

### కుటుంబ వ్యవస్థే జీవనాడి..

భారతదేశం జీవనాడి కుటుంబ వ్యవస్థనే.. అలాంటి వ్యవస్థకు చాలా ప్రాధాన్యత ఉంది. కానీ ఆధునిక కాలంలో ఆ బంధాలు తెగిపోతున్నాయి. ఒక ఉద్యోగికి తన జీతం ఎంత ముఖ్యమో, ఆ జీతం వచ్చే స్థాయికి చేర్చిన తల్లిదండ్రులు అంతకంటే ముఖ్యం. ప్రభుత్వం ఈ చట్టాన్ని కేవలం శిక్షగా కాకుండా, ఒక బాధ్యతగా గుర్తు చేసే ప్రయత్నంగా చూడాలి. కన్నవారిని ప్రేమగా చూసుకునే వారికి ఈ చట్టం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదు.., కానీ నిర్లక్ష్యం చేసే వారికి మాత్రం గట్టి గుణపాఠం అవుతుంది. అమ్మనాన్నలు మనకు కావాల్సింది డబ్బు కాదు, కొంచెం సమయం, ప్రేమ మాత్రమే. అది ఇవ్వలేని పక్షంలో ఇలాంటి చట్టాలు రాక తప్పవు మరి!

### ఎవరు రూపొందిస్తున్నారు?

ఈ చట్టం కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిటీని కూడా నియమించింది. సీఎస్ రామకృష్ణారావు, మాజీ సీఎస్ శాంతి కుమారితో కూడిన ఈ కమిటీ ప్రస్తుతం చట్టానికి సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేస్తోంది. త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లోనే దీనికి ఆమోదం ముద్ర వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, ఈ చట్టం ఎవరికి వర్తిస్తుంది అనే దానిపై క్లారిటీ ఇచ్చారు. 2023 నుంచి ఉద్యోగాల్లో చేరిన వారికి ఇది వర్తించనుంది. తల్లిదండ్రులు తమ పిల్లల నిర్లక్ష్యం గురించి ఫిర్యాదు చేస్తే, అధికారులు విచారణ జరుపుతారు. ఆ విచారణలో నిజమని తేలితే జీతంలో కోత అమలు చేస్తారు.

# ఎమ్మెల్యే జీఎంఆర్ ను కలిసిన జిన్నారం పాలకవర్గం



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** హోలీ పండుగ సందర్భంగా జిన్నారం మున్సిపల్ చైర్మన్ యాట జనార్ధన్ నేతృత్వంలో పాలకవర్గ సభ్యులు, పార్టీ నాయకులు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ అభివృద్ధి అంశాలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ కు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి పాలకవర్గం సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నారం జెడ్పీహెచ్ఎస్‌లో సంచార ప్రయోగశాల సందడి

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందింపు






**అన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా సంచార ప్రయోగశాల బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు సైన్స్ పరికరాలతో ప్రత్యక్ష ప్రయోగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే లక్ష్యంగా పలు ఆసక్తికర ప్రయోగాలు చూపించారు. సైన్స్ మొబైల్ ల్యాబ్ విజ్ఞాన శాస్త్ర నిపుణులు విఠల్, శివకుమార్ భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవ శాస్త్రానికి సంబంధించిన వివిధ ప్రయోగాలను చేసి వాటి వెనుక ఉన్న సూత్రాలను విద్యార్థులకు సులభంగా వివరించారు. ప్రత్యక్షంగా ప్రయోగాలు చూడడంతో విద్యార్థులు ఆసక్తిగా ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల విద్యాధికారి పౌలీనా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. సైన్స్ ఉపాధ్యాయులు మణి కుమార్, శ్రీదేవి, లక్ష్మి ప్రసన్న,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలపడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవ తెలంగాణ న్యూస్:** కంటోన్మెంట్ కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ముస్లిం మైనారిటీ సోదరీమణులకు మంజూరు చేసిన కుట్టు మిషన్ల పథకంలో కంటోన్మెంట్ సోదరీమణులు కూడా ఉండి, ఆర్థికంగా బలపడి వృద్ధి లోకి రావాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మైనారిటీ కార్పొరేషన్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి నియోజకవర్గానికి 200 కుట్టు మిషన్లను మంజూరు చేయించి , ఇటీవల అధికారులతో కలిసి పంపిణీ చేశారు. మంగళవారం వార్డు 1 బోయిన్ పల్లి , కడక్ పుర, పెన్షన్ లైన్ ప్రాంతాల నుంచి కుట్టు మిషన్లు పొందిన లబ్ధిదారులు పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి తమకు కుట్టు మిషన్లు మంజూరు చేయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తనను కలిసిన సోదరీమణులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మహిళా సోదరీమణుల ఆర్థిక స్వావలంబన కోసం తన కృషి ఎల్లప్పుడూ ఉంటుందని, మీరు కూడా ఎవరికి వారు కాకుండా ఐకమత్యంగా కష్టపడి వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని దానికి ప్రభుత్వం తరపునే కాకుండా వ్యక్తిగతంగా తాను కూడా సహాయ,సహకారాలు అందిస్తానని చెప్పారు.

# నీటి సమస్య తీర్చిన రాఘవేంద్ర గౌడ్ జిహెచ్ఎంసి 297

## డివిజన్ ప్రజలకు ఉచిత మంచినీటి ట్యాంకర్ ఏర్పాటు



**మేడ్చల్,వాస్తవ తెలంగాణనూస్ ప్రతినిధి:** మేడ్చల్ జిహెచ్ఎంసి 297 డివిజన్ కి చెందిన రామన్న గారి రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ వచ్చే వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని మేడ్చల్ పట్టణ ప్రాంతంలోని ప్రజలు నీటి సమస్యలు తీర్చాలన్న సంకల్పంతో సమస్య తెలుసుకొన్న వెంటనే తన సొంత డబ్బులతో వాటర్ ట్యాంకర్ ని ఏర్పాటు చేసి రోజు ఉచితంగా నీటిని ఇవ్వడం జరుగుతుందని మీడియా తో తెలిపారు రాఘవేందర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను ఎప్పుడూ ప్రజల సమస్యల తీర్చడంలో ముందుంటారని ప్రజల శ్రేయస్సు కొరకే నా ప్రయాణం ఉంటుందని మేడ్చల్ ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.

# కేరళ పొంగల్ వేడుకల్లో ఆదర్శ్ రెడ్డి



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో కేరళ సంఘం ఆధ్వర్యంలో అట్టుకల్ అమ్మ వారి ఆశీస్సులతో పొంగల్ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సంస్కృతులు, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కేరళ సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ పొంగల్ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో అనీష్, బిన్ను, సుదర్శన్, అనిల్, బిజు తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ గౌడ్, చిన్న, రాకేష్, మునీందర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పొంగల్ నైవేద్యాన్ని సమర్పించారు. కార్యక్రమం సాంస్కృతిక ప్రదర్శనలు, భజనలతో ఉత్సాహభరితంగా సాగింది. నిర్వాహకులు ఆదర్శ్ రెడ్డి ని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



# వెంకంపేటలో అంబరాన్ని అంటిని హోలీ సంబరాలు

## – వెంకంపేటలో ఘనంగా హోలీ సంబరాలు వేడుకలు





చెన్నూర్, మార్చి 03. (వాస్తవ తెలంగాణ న్యూస్) : చెన్నూర్ మండలం వెంకంపేట గ్రామంలో హోలీ పండుగని ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా ప్రేమ, స్నేహాల కలయితో రంగులు చల్లుకుంటు సంబరాలు చేసుకున్నారు. అందరూ ఏకమై సంతోషంగా జరుపుకోవడంతో వెంకంపేటలో పండుగవాతావరణం నెలకొంది. మన గ్రామంలో ఎల్లప్పుడూ ఇలానే కలిసి మెలిసి ఉండాలని గ్రామస్తులు కోరుతూ హర్షం వ్యక్తం చేశారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డి 50వ వివాహ వేడుకలకు ఘన సన్నాహాలు -- భద్రారెడ్డి





మేడ్చల్ జిల్లా, **వాస్తవ తెలంగాణ న్యూస్** మార్చి 3, ఘట్‌కేసర్: చామకూర మల్లారెడ్డి 50వ వివాహ వార్షికోత్సవం (గోల్డెన్ జూబ్లీ) వేడుకలను ఘనంగా నిర్వహించాలని చామకూర భద్రారెడ్డి పిలుపునిచ్చారు. మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు అయిన మల్లారెడ్డి గారి గోల్డెన్ జూబ్లీ వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో విశేషంగా జరపాలని తెలిపారు. ఈ సందర్భంగా ఘట్‌కేసర్ ఉమ్మడి మండలంలో నిర్వహించబోయే వివిధ కార్యక్రమాలపై చర్చించేందుకు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భద్రారెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ వేడుకలను ప్రజాస్వావ్యోత్సవంగా నిర్వహిస్తూ, సేవా కార్యక్రమాలు మరియు క్రీడా పోటీల ద్వారా యువతను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు. **క్రికెట్ టోర్నమెంట్ వివరాలు:**తేదీలు: మార్చి 10 నుండి 17 వరకు స్థలం: కాచ్వాని సింగారం, నారాపల్లి సెంట్రల్ గ్రౌండ్స్ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా భారీ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఈ టోర్నమెంట్ దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి మార్చి 10న కే.టి. రామారావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు వెల్లడించారు.

సన్నాహక సమావేశంలో ఉమ్మడి మండలానికి చెందిన ప్రముఖ నేతలు, కార్యకర్తలు పాల్గొని వేడుకల విజయవంతానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. గోల్డెన్ జూబ్లీ వేడుకలతో ఘట్‌కేసర్ ప్రాంతంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొననుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమం "దండి మార్చి 2. 0 కార్యక్రమం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ"....




**వాస్తవ తెలంగాణ న్యూస్** భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గద ర్శకత్వంలో దేశ యువత భవిష్యత్తుకి ప్రతిబ oధకంగా మారిన మాదగద్రవ్యాల పట్ల చైతన్యం కలిగించాలని "వైబ్రoట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్" ఆధ్వర్యంలో బలమైన కార్యాచరణ రూపొందించడం జరిగింది. మాదక ద్రవ్యాలను అరికట్టడం కోసం బలమైన ఉద్యమం చేయాలనే దృఢ సంకల్పంతో ఆనాడు స్వాతంత్ర సంగ్రామంలో మహాత్మా గాంధీ దేశ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించడం కోసం "దండి మార్చిని" (ఉప్పు సత్యాగ్రహాన్ని) నిర్వహించిన విషయం మనందరికీ తెలిసినదే ఆ మహాత్ముని బాటలో ఈనాడు దేశ ప్రజల్లో డ్రగ్స్ మహమ్మారి పట్ల చైతన్యం కలిగించాలని ధ్యేయంతో దండి మార్చి 2.0 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. దండి మార్చ్ 2. 0 లో భాగంగా 100 మీటర్ల పొడవైన జాతీయ పతాకంతో వేలాదిమంది విద్యార్థులు మరియు యువతతో ర్యాలీ మరియు మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేసే కార్యక్రమం కు సంబంధించిన ఆహ్వాన పత్రికను బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు టిడిపి కార్యాలయము నందు ఆవిష్కరించినారు. వేగేసిన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు, ప్రజలు భాగస్వామ్యం దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపాలని దండి మార్చ్ 2. 0 కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరినారు. పై ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో రోజ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పొందుగుల.ప్రసాద్, శ్రీ భావపురి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఆవుల వెంకటేశ్వర్లు, మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ ప్రతినిధి ఎస్.కె సాదిక్, స్టేట్ మైనార్టీ సెల్ సెక్రెటరీ ఫరీద్, కర్లపాలెం టిడిపి మండల అధ్యక్షులు వై. భూపతి రావు, మద్దాల ముసలయ్య, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రేమ హస్తం ఫౌండేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు అప్పన్న హస్తం



**వాస్తవ తెలంగాణ న్యూస్** ఘట్‌కేసర్, మార్చి 03: ప్రేమ హస్తం ఫౌండేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాలలో నివసిస్తున్న వృద్ధులకు ప్రతి నెల మొదటి వారంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండర్ మరియు చైర్మన్ రెవరెండ్ డాక్టర్ విజయ్ దార్ల తెలిపారు. ఉప్పల్ పరిసర ప్రాంతంలో ఉన్న శ్రీ కృష్ణ ఓల్డ్ ఏజ్ హోమ్ లో నివసిస్తున్న వృద్ధులకు భోజనం మరియు టిఫిన్ సౌకర్యం కల్పిస్తున్నామని, ఈ కార్యక్రమం గత ఒక సంవత్సరంగా నిరంతరంగా కొనసాగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక మంది వృద్ధులు అనాధాశ్రమాలలో నివసిస్తూ ప్రాథమిక అవసరాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వారికి అవసరమైన భోజన పదార్థాలు, కప్పుకోవడానికి బెడ్‌షీట్లు వంటి అవసరమైన వస్తువులను అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నెల మొదటి వారంలో ఉప్పల్ పరిసర ప్రాంతంలోని వృద్ధాశ్రమాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ మరియు చైర్మన్ విజయ్ దార్ల, రెవరెండ్ డాక్టర్ ఎలిజిబెత్ దార్ల, సభ్యులు సిహెచ్ నాగేశ్వరరావు, పరిమళ, ఓ జే మోజస్, టి రోజా, కె రాజారావు, రిబ్కారాణి, కోళ జయ, జిమ్మీ, కౌశిక్, నేహా, నయోమి, వినయ్, సూచిత, నేహా హనోకు, అనుష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల సమస్యలు పరిష్కరించడమే బిజెపి "జనత వారిది" ప్రధాన ఉద్దేశం-లక్ష్మణ్ మేకల

## బిజెపి ఎస్సీ మోర్చా కోస్తాంధ్ర జోనల్ ఇంచార్జ్



మంగళగిరి, **వాస్తవ తెలంగాణ న్యూస్** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కరించుటకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జనతా వారధి" కార్యక్రమం బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వెఒండి వీరబాబు నేతృత్వంలో మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా బిజెపి ఎస్సీ మోర్చా కోస్తాంధ్ర జోనల్ ఇంచార్జ్ లక్ష్మణ్ మేకల పాల్గొని ప్రజా సమస్యల పైన మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ ను కలిసి ప్రజా అవసరతలను వివరిస్తూ మంగళగిరి పట్టణంలో కాళికాదేవి టెంపుల్ ఎదురుగా ప్రయాణికులకు బస్ షెల్టర్ లేక చాలా ఇబ్బందులకి గురవుతున్నారని, ప్రజలు ఆ సమస్యను బిజెపి "జనతా వారధి" దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించమని కోరియున్నారు. ఈ సందర్భంగా ఆ సమస్య పట్ల భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అడిషనల్ కమిషనర్ కి =వినతిపత్రం అందించి బస్సు సెంటర్ ను ఏర్పాటు చేయమని కోరారు. మరియు తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుండిమెడ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా వాటర్ బోరు వేసినప్పటికీ నేటికీ వాడుకలోకి రాని విధానాన్ని వివరిస్తూ వెంటనే ప్రజలకు అవసరాల నిమిత్తం వాటర్ బోరును నీటి సరఫరాను అందించాలని కోరారు. ఈ సందర్భంగా సదరు ప్రజా సమస్యలపై అడిషనల్ కమిషనర్ కె శకుంతల సానుకూలంగా స్పందిస్తూ వెంటనే సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ కార్యదర్శిపడమటి సురేష్, బిజెపి ఓ బి సి నాయకులు బొందిలి చౌహాన్ సింగ్, మంగళగిరి రూరల్ మండలం నాయకులు గాదె విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ పండుగ వేడుకలు



**వాస్తవ తెలంగాణ న్యూస్** మార్చ్ 3 మధిరలో స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు పరస్పరం రంగులు చల్లి ఆనందంగా హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారంతా ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ హోలీ పండుగ సోదరభావం, ఐక్యతకు ప్రతీక అని తెలిపారు. సమాజంలో అందరూ ఆనందంగా, ఐక్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, యువకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహంగా జరిపారు. హోలీ పండుగ సందర్భంగా స్విమ్మర్స్ అందరికీ లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి లక్కిరెడ్డి అమ్మడు స్వీట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పల్లపోతుల ప్రసాదరావు,చుక్కా రాంబాబు, చల్ల సత్యనారాయణ, గండూర్ రాంబాబు, ఊట్కూరు భాస్కరరావు, జింకల కోటేశ్వరరావు, లింగంపల్లి అప్పారావు, ఆవుల సంతోష్, ఆదూరి అబ్రహం, కొలగాని ప్రసాద్, శీలం శ్రీనివాసరెడ్డి (ఎన్ ఎస్ ఆర్ )వనమా కిరణ్, గొల్లపల్లి శ్రీనివాస చారి, మిడ్ స్ట్రీట్ ఆనిఫ్, వంగవీటి రాజశేఖర్, వట్టే సైదులు, వందనపు శ్రీనివాసరావు, మేకల ఉపేంద్ర, సముద్రాలు ఉపేంద్ర, చిట్టాల శేషు, శ్రీశైలం,చలువాది వరుణ్, ఫైర్ పిచ్చిరెడ్డి,ఎస్బిఐ రాజశేఖర్ రెడ్డి కొత్తూరు నరసింహారావు టీచర్ అజయ్ కోలా ప్రసాద్ వెంకన్న అర్జున్ మణిదీప్ శేఖర్ రెడ్డి అబ్బాయిలు ఆవుల శాన్వి బంటి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కొరకు పాటుపడే వ్యక్తి అందరివాడిగా మనసులో ఉన్న వ్యక్తి ఉద్యోగ విరమణ సన్మాన గ్రహీత ఎంఈఓ ప్రభాకర్



**వాస్తవ తెలంగాణ న్యూస్** మార్చి 3 మండలం పరిధిలో దెందుకూరు గ్రామ లో శ్రీరస్తు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉద్యోగి విరమణ సన్మానం గ్రహీత ఎంఈఓ ప్రభాకర్ కార్యక్రమంలో భాస్కర్ స్కూల్ అధినేత సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు ప్రముఖులుఅలూరి వెంకటేశ్ రెడ్డి కోటిరెడ్డి వేణు ప్రైవేట్ స్కూలు అధినేతలు మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకట రెడ్డి ఖమ్మంపాడు సర్పంచ్ విద్యాసంస్థల అధినేత అంజన్ బాబు పుతంబకా కృష్ణ ప్రసాద్ ఈవో ప్రభాకర్ సన్మాన విద్యా రంగంలో నిజాయితీగా పనిచేసే అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేసే విద్యాధికారులు మరింతగా సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు అదేవిధంగా. ప్రభాకర్ తన విధుల్లో నిబద్ధతతో పనిచేసి ఉపాధ్యాయులు, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని తెలిపారు. ఇటువంటి అధికారులు ఉండటం విద్యా వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న పలువురు ప్రముఖులు ప్రభాకర్ గారిని సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగ విరమణ పొందిన ఎంఈఓ ప్రభాకర్ సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఉద్యోగ విరమణ పొందిన ఎంఈఓ ప్రభాకర్ సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఉద్యోగ విరమణ పొందిన ఎంఈఓ ప్రభాకర్ సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు. ఉద్యోగ విరమణ పొందిన మధిర ఎంఈఓ ప్రభాకర్ సన్మాన సభ ఘనంగా ప్రారంభం..హాజరైన రాజకీయ నాయకులు ఉపాధ్యాయ సంఘాలు తదితరులు. ప్రైవేట్ స్కూల్లో అధినేతలుప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభిమానులు రాజకీయ నాయకులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# పకిటెక్యాలో అంబరాన్నంటిన చిన్నారుల హోలీ సంబరాలు



**వాస్తవ తెలంగాణ న్యూస్** ఘట్‌కేసర్ ప్రతినిధి /మార్చి 3: మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, ఉప్పల్ జోన్ ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని ఎదులాబాద్ డివిజన్ పకిటెక్యాలో హోలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం జరిగిన ఈ వేడుకల్లో స్థానిక చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ఒకరిపై ఒకరు రంగుల చల్లుకుంటూ సందడి చేశారు. పకిటెక్యాలోని కాలనీల్లో చిన్నారుల కేరింతలతో పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుండే చిన్నారులు గులాబి,పసుపు, ఆకుపచ్చ వంటి రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. పెద్దల సమక్షంలో చిన్నారులు సాంప్రదాయబద్ధంగా ఎంతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు. రంగులు పూసుకున్న చిన్నారులు తమ స్నేహితులతో కలిసి ఫోటోలకు ఫోజులిస్తూ ఆనంద పారవశ్యంలో మునిగిపోయారు.

# హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సోదరుడు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు

**వాస్తవ తెలంగాణ న్యూస్** నారాయణాఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 3 నారాయణఖేడ్



నియోజకవర్గం కేంద్రంలో శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి స్వగృహంలో హోలీ సంబరాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యూత్ పిల్లలతో యువత హోలీ సంబరాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ హోలీ పండుగ అంటే రంగుల పండుగ మాత్రమే కాదు మనుషుల మధ్య ఉన్న విభేదాలను తొలగించే మైత్రి పండుగ ఈ పండుగ శత్రువులను స్నేహితుడిగా మార్చే శక్తి కలిగిన రోజు బరువైన బాధలను తు డిచిపెట్టే జీవితాన్ని రంగులమయం చేసే ఉత్సాహపూరిత వేడుక అని నియోజకవర్గం మున్సిపాలిటీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ 9 వార్డ్ కౌన్సిలర్ బాణపురం రాజు ముదిరాజ్,మధుసూదన్ రెడ్డి, పి. సుధాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి,శరత్,గోవర్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి,లక్ష్మణ్, హరి, సంగప్ప,శివకుమార్, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యా తో పాటు విజ్ఞాన యాత్రలు. ప్రత్యక్ష అభ్యాసనాలు : ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్

**వాస్తవ తెలంగాణ న్యూస్** ధర్మపురి మార్చి 3 విద్యతో పాటు విజ్ఞాన యాత్రలు కూడ విద్యార్థులకు ప్రత్యక్ష అభ్యానాలు అవుతాయి అని ప్రధానోపాధ్యయులు నీలం సంపత్ అన్నారు సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని పాశిగామ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,లతో కలిసి విద్య, విజ్ఞాన, వినోదయాత్రలో భాగంగా కాకతీయులు పరిపాలించిన రాజధాని అయిన ఓరుగల్లు పట్టణాన్ని సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులు కాకతీయ రాజుల కట్టడాలను, ప్రపంచ వారసత్వ సంపదగా నిలిచిన రామప్ప దేవాలయం, లక్నవరం తీగల వంతెన మరియు దీపం , ఓరుగల్లు కోట కాకతీయ శిలా తోరణాలను, వేయి స్తంభాల గుడిని సందర్శించడం జరిగింది. రామప్ప దేవాలయంలోని రాతి స్వరాలు పలికే శిల్పకళాకు విద్యార్థులు ఆశ్చర్య పోవడం జరిగింది. అదేవిధంగా కాకతీయుల కోట తెలంగాణకే తలమానికంగా నిలిచిన తోరణం, వేయి స్తంభాల గుడిని సందర్శించి, ప్రాచీన భారత వారసత్వ శిల్పకళకు, నీటిపై తెలియాడే ఇటికలను చూసి చాలా ఆసక్తిని వ్యక్తపరచడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యయులు నీలం సంపత్ మాట్లాడుతూఇటువంటి విహార విద్య విజ్ఞాన యాత్రలు వల్ల విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాలతో పాటు ప్రాచీన వారసత్వం పై ఆసక్తి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తాయని ప్రధానోపాధ్యయులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, ప్రణీత, రజిత, పాఠశాల సహాయకులు పాల్గొన్నారు.





# విద్యుత్ షాక్ తో మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడికి లేబర్ ఇన్సూరెన్స్ డబ్బులు మంజూరి



**వాస్తవ తెలంగాణ న్యూస్** ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 03 జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు లింగాల చిన్నయ్య ఇటీవల తేదీ 2-09-2025 నా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందగా లేబర్ ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని ఎండపల్లి మండలం బిజెపి పార్టీ మజ్దూర్ సంఘం అధ్యక్షులు సిగిరి ఆనంద్ మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలిసి వినతి పత్రం 07-01-2026 నా అందించగా వెంటనే స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి లేబర్ బోర్డు అధికారులు ఆయన సీఈవో గంగాధర్ ను లేబర్ ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించాలని ఆదేశించారు మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాలు అందుకున్న లేబర్ బోర్డ్ అధికారులు సీఈఓ గంగాధర్ విజయ సాగర్ లు వెంటనే యాక్సిడెంట్ బీమా 10 లక్షల రూపాయలు మంజూరు చేసి మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడు లింగాల చిన్నయ్య భార్య అయిన(నామిని) సుశీల అకౌంట్లో పది లక్షల రూపాయలు జమ చేయడం జరిగింది లేబర్ బీమా డబ్బులు తొందరగా ఇప్పించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కి ఎండపల్లి మండల బిజెపి పార్టీ మజూరిది సంఘం అధ్యక్షులు సిగిరి ఆనంద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# 10 వ తరగతి 100% ఫలితాల భావం ఏమిటి పరీక్షలువిద్యార్థులకా ఉపాధ్యాయులకా

**వాస్తవ తెలంగాణ న్యూస్** నారాయణాఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 3ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి పరీక్షలు వచ్చేసాయి మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు 100% ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నారు. దీనిని కింది స్థాయిలో ఎలా అర్థం చేసుకుంటున్నారు 100% ఉత్తీర్ణత అంటే విద్యార్థులు బాగా చదువుకొని పాస్ అవ్వాలనా లేక ఎటువంటి దారి ఎంచుకొని అయినా 100% ఉత్తీర్ణత పొందడమా 100% ఉత్తీర్ణత పొందడానికి కోసం ఉన్నత విద్య శాఖ 52 రోజుల ప్రణాళిక,అలాగే మూడు ప్రాక్టీస్ టెస్టులను నిర్వహిస్తుంది.



ఇదంతా సరే ఇన్ని విషయాలను చేసిన తర్వాత ఇంకా ఎందుకు పరీక్షా విధానం మారడం లేదు ఇంకా ఎన్ని రోజులు ఈ చూచిరాతల పరీక్షలు అసలు పరీక్షలు విద్యార్థులకా లేక ఉపాధ్యాయులకా అంటే ఉపాధ్యాయులకే అనిపిస్తుంది. గత మూడు సంవత్సరాలుగా 10వ తరగతి ఫలితాలను చూసుకుంటే 2025 -92.78%, 2024 -91.31. 2023-86.60 గా ఉన్నాయి, కానీ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాలను చూసుకుంటే ఉత్తీర్ణత శాతం 67%-69% గా ఉంది. ఇంత తేడా ఎందుకు వస్తుందో స్పష్టంగా తెలుస్తుంది . ఈ విషయంపై సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఓ సందర్భంలో మాట్లాడడం జరిగింది. చూచిరాతల విద్యల వల్ల బాగా సన్నద్ధమైన విద్యార్థులకు నిరాశే మిగులుతుంది. సంవత్సరం పాటు గంటల తరబడి చేసిన సాధన చూచిరాతల పరీక్షల ముందు ఓడిపోతుంది. తప్పులను ఆపాల్సిన అధికారులే దగ్గరుండి చూచి రాతలను ప్రోత్సహిస్తున్నారు ఎందుకంటే 100% ఉత్తీర్ణత రాకుంటే తను సంజాయిషీ ఇవ్వాల్సి వస్తుంది అని, తనకెందుకు ఈ అనవసరమైన తలనొప్పి అని. అందుకే విద్యార్థులు వాళ్ళ ఇష్టారీతిన పరీక్షలు రాసుకున్నా అడగడం లేదు ఎవరైనా నిబద్ధత కలిగిన అధికారి ఈ విషయంపై కఠినంగా ఉంటే మరుసటి రోజే అధికారిని మార్చి వేస్తున్నారు. ఒకప్పుడు కేవలం ఎస్ జి టి ఉపాధ్యాయులు మాత్రమే 10వ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్ గా ఉండేవారు ఒకవేళ అవసరం ఉంటే స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్ గా పంపేవారు కానీ తను బోధించే సబ్జెక్ట్ టీచర్ ని ఇన్విజిలేటర్ గా పంపకుండా చూసుకునేవారు. కానీ ఇప్పుడు ప్రత్యేకంగా సబ్జెక్టులో మంచి పరిజ్ఞానం ఉన్న ఉపాధ్యాయులను ఇన్వెజిలేటర్ గా నియమించడం జరుగుతుంది. ఇలాంటి చూచి రాతల పరీక్షలు ఎవరిని ఉద్ధరించడానికి ఇలాంటి ప్రక్రియ ద్వారా మనం విద్యార్థులకు మేలు చేస్తున్నామా లేక కీడు చేస్తున్నామా ఒకసారి ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది. ఉత్తీర్ణత శాతంలో మొదటి స్థానం లో ఉండడానికి జిల్లా స్థాయి అధికారులు ప్రయత్నిస్తున్నారు కానీ ఆ ఫలితాలను ఏ విధంగా ఏ విధంగా సాధిస్తున్నారు అనేది గమనించాల్సిన విషయం. ఇలాంటి చూచి రాతల పరీక్షల వలన విద్యార్థులు ఉపాధ్యాయుల అవసరంలేదనే నిర్ణయానికి వస్తున్నారు ఎలాగైనా చూసి పరీక్షలు రాసుకోవచ్చు ఎందుకు మనం ఇంకా స్కూల్ కి వెళ్లడం ఎందుకు కష్టపడడం ఎందుకు ఉపాధ్యాయుడిని కలవడం అనే భావన విద్యార్థులలో వస్తుంది. ఉపాధ్యాయులు కూడా నిస్సహాయులుగా ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. కొంతమంది విద్యార్థులు సంవత్సరం మొత్తం కష్టపడి పరీక్షలకు సన్నద్ధమే వస్తున్నారు. కానీ మొదటి పరీక్ష రాస్తున్నప్పుడు, పక్కన చూచిరాతల పరీక్షలను చూసి ఆ విద్యార్థులు మానసికంగా ఎంతో కృంగిపోతున్నారు. సంవత్సరం పాటు కష్టపడి చదివాను, తన కష్టం ఫలితం ఇంతేనా అని నిస్పృహకు గురవుతున్నారు.

**ఎటువంటి తప్పులు నైనా చేసి 100% ఫలితాలను సాధించాలని**

అనుకున్నాక ఇంకా ఈ 52 రోజుల ప్రణాళిక ఎందుకు స్పెషల్ క్లాస్ లు ఎందుకు స్క్వాడ్స్ ఎందుకు ఉన్నత అధికారులు ఇప్పటికైనా స్పందించి ఇలాంటి చూచిరాతల పరీక్షలకు స్వస్తి చెప్పాలి. ఉత్తీర్ణత శాతం కన్నా నాణ్యమైన విద్యా ఫలితాలను సాధించడానికి ప్రయత్నించాలి.

# విద్యా కమిషన్‌లోని అసంబద్ధ సిఫారసులను తొలగించాలి:నాగర్ కర్నూల్ జిల్లా టీచర్స్ జేఏసీ డిమాండ్





**వాస్తవ తెలంగాణ న్యూస్** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 3): నాగర్ కర్నూల్ జిల్లాలోని టీచర్స్ జేఏసీ, తెలంగాణ విద్యా కమిషన్ సమర్పించిన విధాన పత్రంలో ఉన్న అసంబద్ధ సిఫారసులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసింది. కమిషన్‌కు చైర్మన్‌గా వ్యవహరించిన ఆకునూరి మురళి ఆధ్వర్యంలో రూపొందించిన ప్రతిపాదనల్లో కొన్ని అంశాలు ప్రభుత్వ విధానానికి ఉపయోగకరంగా ఉన్నప్పటికీ, అనేక సూచనలు ఆచరణ సాధ్యం కానివిగా ఉన్నాయని తీవ్రంగా ఆక్షేపించారు.మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జేఏసీ చైర్మన్ డి. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కమిషన్ ప్రతిపాదించిన విధానాలపై విస్తృతంగా చర్చించారు.ప్రధాన అభ్యంతరాలు:మండలాన్ని యూనిట్‌గా తీసుకుని ఒక్క మండలంలో 3 లేదా 4 పాఠశాలలే ఉండాలనే ప్రతిపాదన గ్రామీణ విద్యార్థులకు విద్యను దూరం చేసే చర్యగా అభిప్రాయపడ్డారు.విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని 45% నుంచి 75%కు పెంచే ప్రతిపాదన విద్యార్థులపై మానసిక ఒత్తిడిని పెంచి, డ్రాప్‌అవుట్‌లు పెరిగే ప్రమాదం ఉందన్నారు.ఉపాధ్యాయ శిక్షణకు సంబంధించిన కొన్ని సూచనలు జాతీయస్థాయి నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిటిఈ) నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.వివిధ ప్రవేశ పరీక్షలను రద్దు చేయడం కార్పొరేట్ విద్యా వ్యవస్థలకు ఊతమిచ్చే చర్యగా అభివర్ణించారు.ఒకే క్యాంపస్‌లో 1500 మందికి పైగా విద్యార్థులతో పాఠశాలలు నిర్వహించడం ఆచరణ సాధ్యం కాదన్నారు.ఉపాధ్యాయులను ఐదు సంవత్సరాల కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించి, ఆ తర్వాత పనితీరు ఆధారంగా కొనసాగింపు ఇవ్వాలనే ప్రతిపాదన అన్యాయమని విమర్శించారు. ఉపాధ్యాయుల వేతనాలు అధికమని తగ్గించాలని సూచించడం అసహేతుకమని పేర్కొన్నారు.

పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దు చేయాలనే ప్రతిపాదన తీవ్ర అన్యాయం అవుతుందని ముక్తకంఠంతో వ్యతిరేకించారు.విద్యా కమిషన్‌లోని పలు సిఫారసులు విద్యారంగాన్ని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ, అసంబద్ధ సిఫారసులను తొలగించి తెలంగాణ ప్రజల, విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా విధానాలను పునర్విమర్శించాలని జేఏసీ డిమాండ్ చేసింది.ఈ సమావేశంలో జేఏసీ నాయకులు డాక్టర్ శ్రీధర్ శర్మ, బి.ఇ. విజయ్ కుమార్, బి. రాజారెడ్డి, గుడిపల్లి నిరంజన్, లక్ష్మణ్ నాయక్, సిహెచ్ వెంకట్, పచ్చిపాల సుబ్బయ్య, కూరాకుల ఆంజనేయులు, టి. రమేష్, కొంగరి జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లకు 10వ తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల తరలింపు



**వాస్తవ తెలంగాణ న్యూస్** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మా (మార్చి 3): నాగర్ కర్నూలు జిల్లాలో ఈనెల 14 నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల ప్రశ్న పత్రాలు పేపర్1 ప్రశ్నపత్రాలను మంగళవారం పోలీస్ బందోబస్తు మధ్య జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. జిల్లాలో 60 కేంద్రాలు వాటిలో పదివేల10,658 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ పర్యవేక్షణలో చీఫ్ సూపర్డెంట్లు డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో ప్రశ్నాపత్రాల పంపిణీ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షలు నిర్వహణ అధికారి రాజశేఖర్రావు,ఎంఈఓ కుర్మయ్య, ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, కృష్ణారెడ్డి, మండల విద్యాధికారులు తదితరులు ఉన్నారు.

# సినిమా సిత్రం

# రకుల్ పరవశం

అవార్డు వేడుకలో బ్లూ డిజైన్ డ్రస్‌లో సోయగం

రకుల్ ప్రీత్ సింగ్ నటించిన 'దేదే ప్యార్ దే 2' సినిమాకి గాను బెస్ట్ పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకోవడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే తాజాగా జీ సినీ అవార్డ్స్ 2026 వేడుకల్లో భాగంగా రకుల్ ప్రీత్ సింగ్ అవార్డు అందుకున్న క్షణాలకు సంబంధించిన ఫోటోలను తన ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. ఇందులో బ్లూ గ్లిటర్‌తో డిజైన్ చేసిన ఒక అందమైన డ్రెస్ ధరించి తన అందాలతో వేడుకకే స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది ఈ ముద్దుగుమ్మ. ఫ్రంట్ డీప్ వీ నెక్ తో డిజైన్ చేసిన ఈ డ్రెస్ ఈమె అందాలను రెట్టింపు చేసింది. అసలే వైట్ స్కిన్ టోన్ దీనికి తగ్గట్టు బ్లూ డ్రెస్ ఇక ఈమె అందాలను ఏ విధంగా మార్చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మొత్తానికైతే బ్లూ డ్రెస్ లో జీ సినీ అవార్డ్స్ వేడుకల్లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది రకుల్ ప్రీత్ సింగ్. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. రకుల్ ప్రీత్ సింగ్ విషయానికొస్తే.. ఒకప్పుడు సౌత్ సినిమాలలో నటించి భారీ పాపులారిటీ అందుకున్న ఈమె.. ముఖ్యంగా రామ్ చరణ్ , అల్లు అర్జున్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోల సినిమాలతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది. కెరియర్ పీక్స్ లో ఉండగానే బాలీవుడ్ కి విచ్చేసిన ఈ ముద్దుగుమ్మ ఇక్కడే సినిమాలు చేస్తూ వచ్చింది. పైగా ప్రముఖ బాలీవుడ్ నటుడు జాకీ భగ్నానీతో ఏడడుగులు వేసి.. ఇప్పుడు అక్కడే సినిమాలు చేస్తూ.. తన భర్తతో కలిసి సినిమాలు నిర్మిస్తూ బిజీగా మారిపోయింది. ఇప్పుడు అవార్డు లభించడంతో తన ఆనందాన్ని అభిమానులతో పంచుకుంది.





# చీరకట్టులో స్పిరిట్ బ్యూటీ

• హీట్ పెంచేస్తున్న త్రిప్తి

బాలీవుడ్ సెన్సేషన్, నేషనల్ క్రష్ త్రిప్తి డిమ్రి తన అందచందాలతో మరోసారి ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఇవి పాత జ్ఞాపకాలుగా మారకముందే అప్‌లోడ్ చేస్తున్నాను అంటూ షేర్ చేసిన చీరకట్టు ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. సంప్రదాయబద్ధమైన లుక్‌లో కనిపిస్తూనే, తనదైన స్టైల్‌లో కుర్రాళ్ల హార్ట్ బీట్ పెంచేస్తోంది ఈ భామ. 'యానిమల్' సినిమాతో ఓవర్‌నైట్ స్టార్‌గా మారిన ఈ బ్యూటీ, ఇప్పుడు తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, సోషల్ మీడియాలో తన అభిమానులను పలకరించడం త్రిప్తి మర్చిపోదు. తాజాగా ఆమె పోస్ట్ చేసిన చీరకట్టు ఫోటోలు ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారాయి. ఫ్యాషన్ డ్రెస్ లో ఎంత బోల్డ్‌గా కనిపిస్తుందో, చీరలో అంతటి హొయలు ఒలికిస్తూ కుందనపు బొమ్మలా మెరిసిపోతోంది. ఇక ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు స్టన్నింగ్ బ్యూటీ అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. పాత జ్ఞాపకాలుగా మారకముందే తన అందాలను ఫ్యాన్స్‌కు షేర్ చేసి, మరోసారి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది ఈ స్పిరిట్ బ్యూటీ



# స్లిమ్‌గా భాగ్యం

కొత్త ఫోటోలతో గాలం

కుర్రకారు క్రష్ గా మారిపోయిన భాగ్యశ్రీ బోర్సే ఈ మధ్యకాలంలో వరుస ప్రాజెక్టులలో బిజీగా మారుతూనే.. మరోవైపు తన అందాలతో ఎప్పటికప్పుడు లైమ్ లైట్ లో నిలుస్తోంది.. 2025లో గౌతం తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన కింగ్డమ్ సినిమాలో హీరోయిన్ గా నటించి ఆకట్టుకున్న భాగ్యశ్రీ బోర్సే అదే ఏడాది రామ్ పోతినేని హీరోగా నటించిన ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాలో హీరోయిన్గా నటించింది. మహేష్ బాబు. ఈ సినిమాతో భారీ విజయాన్ని అందుకుంటుంది అనుకున్నారు కానీ పెద్దగా ఈమెకు సక్సెస్ లభించలేదు. తాజాగా స్లిమ్ డ్రస్ వేసుకుని తన అందాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. భాగ్యశ్రీ షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి కుర్రకారు మాత్రమే కాదు సినీ ప్రియులు కూడా పరవశించిపోతున్నారు. అటు అమ్మాయి లు సైతం ఈమె లుక్కు చూసి వావ్ అంటూ కామెంట్లు చేస్తూ ఉండడం గమనార్హం. ముఖ్యంగా కొంతమంది ఫైర్ ఏమోజీ లతో పాటు హార్ట్ ఎమోజిలు అలాగే లవ్ ఎమోజీలను షేర్ చేస్తూ.. నా మనసు దోచేశావు అంటూ మీమ్స్ కూడా షేర్ చేస్తున్నారు.

# చూపులతో కాటేస్తున్న నిధి

'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో మాస్ ఆడియెన్స్‌ను తన గ్లామర్‌తో కట్టిపడేసిన బ్యూటీ నిధి అగర్వాల్. వెండితెరపై తనకంటూ ఓ ప్రత్యేకమైన ఫాలోయింగ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ, సోషల్ మీడియాలోనూ అంతే యాక్టివ్‌గా ఉంటారు. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలు ఇప్పుడు నెట్టింట హీట్ పుట్టిస్తున్నాయి. ప్రముఖ డిజైనర్ తరుణ్ తహల్యాని డిజైన్ చేసిన బ్లాక్ అవుట్‌ఫిట్‌లో నిధి అగర్వాల్ స్టన్నింగ్‌గా కనిపిస్తున్నారు. ఈ లేటెస్ట్ ఫొటోషూట్‌లో నిధి నలుపు రంగు డ్రెస్ లో నెవ్వర్ బిఫోర్ అనేలా దర్శనమిచ్చారు. ముఖ్యంగా ఆ డ్రెస్‌కు ఉన్న కోర్సెట్ స్టైల్ బ్లౌజ్, దానిపై ఉన్న మెరిసే వర్క్ ఆమె గ్లామర్‌ను రెట్టింపు చేసింది. మోడ్రన్ గౌన్‌లా ఉన్న ఈ డ్రెస్ డిజైన్ ఆమె పర్ఫెక్ట్ గ్లామర్ ను ఎలివేట్ చేస్తోంది. స్టైలింగ్ విషయంలోనూ నిధి చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. హెవీ జ్యువెలరీ జోలికి వెళ్లకుండా, కేవలం నలుపు రంగు హ్యాంగింగ్ ఇయర్ రింగ్స్ ధరించి చాలా క్లాసీగా రెడీ అయ్యారు. జుట్టును లూజ్‌గా వదిలేసి, మినిమల్ మేకప్‌తో తన న్యాచురల్ అందాన్ని హైలైట్ చేశారు. కెమెరా వైపు ఆమె చూస్తున్న తీరు, ఆ కాన్ఫిడెన్స్ చూస్తుంటే 'పర్ఫెక్ట్' లుక్ అంటే ఇదేనేమో అనిపిస్తుంది.



Nidhhi Agerwal

# పరికిణీలో సుందరవల్లి

అందాలతో నభా విందు

నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన గ్లామర్ బ్యూటీ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం , అభినయంతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్న ఈమె.. ఈ ఏడాది ఎలాగైనా సరే పాన్ ఇండియా స్టార్ డంను సొంతం చేసుకోవాలని గట్టిగా ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగానే స్వయంభు తో పాటు నాగబంధం అనే రెండు విభిన్న జానర్లలో సినిమాలు చేస్తోంది. పైగా ఈ రెండు చిత్రాలు కూడా పాన్ ఇండియా వైడ్ రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో ఈ సినిమాలపై అంచనాలు మరింత పెరిగాయనే చెప్పాలి. ఒకవైపు ఈ సినిమాల బిజీ షెడ్యూల్లో పాల్గొంటూనే మరొకవైపు ఇంస్టాగ్రామ్ వేదికగా తమ సినిమాలపై అంచనాలు పెంచే ప్రయత్నం చేస్తోంది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే ఇంస్టాగ్రామ్ వేదికగా రోజుకొక గెటప్ లో అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజా గా లైట్ ఆరెంజ్ లంగా వోణి ధరించిన ఈమె రాధా గెటప్ లో ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా నభా నటేష్ ఈ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరుకు అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ముఖ్యంగా రాధా గెటప్లో సుందరవల్లి అందాలు అదర హో అంటూ కామెంట్లు చేస్తున్నారు.ఇలా తన అందంతో అభిమానులను ఆకట్టుకోవడంతో కృష్ణుడికై వేచిచూసే రాధా గెటప్లో నభా అద్భుతంగా ఉంది అంటూ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794